ప్రకాశం జిల్లా తేది : *19-07-2022*

నూతన సాంకేతికను అందిపుచ్చుకుంటూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించటమే లక్ష్యం: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.ఎస్ గారు.

మిస్సింగ్ మొబైల్ ట్రేసింగ్ ద్వారా రెండు వారాల్లోనే *218* రికవరీ చేసిన ప్రకాశం పోలీసులు, పోయిన సెల్ ఫోన్ లను పోలీసులు త్వరితగతిన రికవరీ చేసి అందచేయడంతో బాధితుల్లో వెల్లువెత్తిన ఆనందం

ఇప్పటి వరకు జిల్లాలో *1358* పైగా మొబైల్స్ ట్రేస్ చేసి భాదితులకు అందజేసిన జిల్లా పోలీసులు,

జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీసు సిబ్బందికి హృదయ కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత ప్రజలు

అధునాతన సాంకేతికత ద్వారా రికవరీ చేసిన *218* సెల్ ఫోన్లను ఈ రోజు జిల్లా ఎస్పీ గారు సంబంధిత బాధిత ప్రజలకు జిల్లా పోలీసు కార్యాలయంలో స్వయంగా అందజేశారు.

ప్రజలు వివిధ కారణాల వలన వారి మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని అనేక ఇబ్బందులు పడుతున్నారనే భావనతో జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా ఒక కార్యాచరణ రూపొందించి, అట్టి పిర్యాదులను అన్ని పోలీస్ స్టేషన్లలో తక్షణమే స్వీకరించేలా నూతన ప్రొఫార్మాను తయారు చేసి అందుబాటులో ఉంచినారు. జిల్లా ఎస్పీ గారు తీసుకున్న ఈ ప్రత్యేక చొరవ వలన జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు *1358* మొబైల్స్ ను నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి బాధితులకు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మిస్సింగ్ మొబైల్స్ ను ట్రేస్ చేయుటకు ఒక ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి గుర్తించడం జరుగుతుందని, మొబైల్ ట్రేసింగ్ ప్రత్యేక డ్రైవ్ ద్వారా రెండు వారాల్లోనే *218* రికవరీ చేసామని తెలిపారు. మిస్సింగ్ మొబైల్ ట్రేసింగ్ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా *3322* మిస్సింగ్ మొబైల్ పిర్యాదులు వచ్చాయని, ఇప్పటి వరకు సుమారు రూ.*1,35,80,000/-* విలువ గల *1358* మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు ఇవ్వడం జరిగిందని, మిగతా ఫోన్ లను కూడా గుర్తించి బాధితులకు అందచేస్తామని ఎస్పీ గారు తెలియచేసారు.

ప్రజలు వారి ఫోన్ పోగొట్టుకున్న లేదా మర్చిపోయినా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్లో గానీ పోలీసు వాట్సాప్ నెంబర్ *9121102266* ద్వారా తెలియ చేయవచ్చని సూచించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో దొరికిన మొబైల్ ఫోన్లను తీసుకుని వాడడం చేయరాదని, వాటిని స్థానికంగా పోలీసు స్టేషన్లలో అప్పగించాలని కోరారు.

ఫోన్లను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరచిన జిల్లాలోని పోలీస్ అధికారులను, ఐటి కోర్ టీం ఎస్సై కె.అజయ్ కుమార్ మరియు సిబ్బందిని అభినందించి, కానిస్టేబుళ్లు జనార్ధన్, అవినాష్ మరియు మల్లికార్జున లకు జిల్లా ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందచేసినారు.

అనేక వినూత్న కార్యక్రమాల ద్వారా  జిల్లా ప్రజలకు ఉత్తమ పోలీస్ సేవలు అందిస్తున్న జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీసు సిబ్బందికి బాధితులు వారి హృదయ కృతజ్ఞతలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు గారు, ***DSB DSP*** బి.మరియదాసు గారు, ఒంగోలు వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు, ఒంగోలు తాలూకా సిఐ శ్రీనివాస రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.












